ప్రజల మాట ప్రగతి బాట

ఎల్బీనగర్ నియోజకవర్గం



చైతన్యపురి డివిజన్ గణేశ్‌పురికాలనీ బీజేపీ నాయకుడు విజయ్‌కుమార్ శనివారం మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చిత్రంలో ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, నాయకులు పవన్, రమణారెడ్డి, వీరన్న యాదవ్



చంపాపేట డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎల్బీనగర బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న కటికోనికుంట మహిళలు

# అభివృద్ధికి పట్టం కట్టండి

- గులాబీ జెండా.. నిరుపేదలకు అండ
- బీఆర్ఎస్‌తో పేదల జీవితాల్లో వెలుగులు
- సీఎం కేసీఆర్ పథకాలు దేశానికే ఆదర్శం
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
- ఇంటింటి ప్రచారంలో గులాబీ శ్రేణులు
- బ్రహ్మరథం పట్టిన ప్రజలు

చంపాపేట, నవంబర్ 25: ఎల్బీనగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. శనివారం చంపాపేట డివిజన్ పరిధి బైరమాల్‌గూడ నుంచి పోచమ్మగడ్డ బస్తీ వరకు కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. వేలాది కోట్లతో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని.. మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోతే గోసపడుతామని తెలిపారు. ఢిల్లీ పార్టీలను బొంద పెట్టాలని.. తెలంగాణ పార్టీకి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ ధర్మకర్త బీసుకుంట్ల సతీశ్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, మహిళా వింగ్ అధ్యక్షురాలు శాగ రోజారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేతలు సుంకోజు కృష్ణమాచారి, ఓరుగంటి వెంకటేశంగౌడ్, బీఆర్ఎస్ ఎల్బీనగర్ యూత్‌వంగ్ అధ్యక్షుడు రవిముదిరాజ్, డివిజన్ యూత్‌వంగ్ అధ్యక్షుడు గండికోట శ్రీనాథ్, నాయకులు సరోజ, రమాదేవి, లక్ష్మి, రజనీ, చేగోని మల్లేశ్‌గౌడ్, నిషికాంత్‌రెడ్డి, సామ శ్రీధర్‌రెడ్డి, మేక సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

### ఎల్బీ నగర్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరేస్తాం

ఎల్బీనగర్, నవంబర్ 25: ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సోదరుడు రణధీర్‌రెడ్డి తెలిపారు. కొత్తపేట డివిజన్‌లోని కాలనీలు, బస్తీల్లో బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, నాయకులు ఉదయ్ గౌడ్, రమావత్ దీప్‌లాల్, మహేశ్‌రెడ్డి, మల్లెపాక యాదగిరి, ఏర్పుల గాలయ్య, ఇటిక్యాల యాదగిరి, జోగు నాగేశ్, బాలాజీ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

### చైతన్యపురి డివిజన్‌లో...

చైతన్యపురి డివిజన్‌లోని కాలనీల్లో బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, సోంటి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు. అదే విధంగా గడ్డిఅన్నారం డివిజన్‌లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్, గండి సన్నీ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బబ్బురి ఆనంద్‌కుమార్ గౌడ్, బాలా గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

మన్సూరాబాద్, నవంబర్ 25: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శివంహిల్స్‌కాలనీ, శివగంగాకాలనీ, పవన్‌గిరికాలనీ, కొలను శివారెడ్డి, సీఎస్ఆర్ కాలనీల్లో శనివారం మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తంరెడ్డి, రామాచారి, నర్సింహ గౌడ్, పారంద నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### నాగోల్‌లో ప్రచారం నిర్వహించిన మాజీ కార్పొరేటర్

బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా నాగోల్ డివిజన్ వెంకట్‌రెడ్డినగర్, వెంకటరమణకాలనీ, పద్మావతికాలనీ, న్యూ మమతానగర్ కాలనీల్లో శనివారం మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఐదు సంవత్సరాలుగా చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల రాజిరెడ్డి, గోల్కొండ మైసయ్య, సతీశ్ యాదవ్, చెరుకు ప్రవీణ్‌గౌడ్, సుర్వి రాజుగౌడ్, గౌరి, లక్ష్మి, కాలనీవాసులు మురళీకృష్ణ, కోటయ్య, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని గెలిపించండి


హయత్‌నగర్, నవంబర్ 25: సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి అతిభారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఏర్పుల దేవ ప్రసన్నకుమార్ అభ్యర్థించారు. శనివారం హయత్‌నగర్ డివిజన్‌లో ఓల్డ్ విలేజ్, నేతాజీ బస్తీ, గుడాల బస్తీ, తోటబస్తీ, నక్క బస్తీ, కుమ్మరి బస్తీ, కమ్మర బస్తీల్లో ఇంటింటికీ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని మరోసారి గెలిపిస్తే ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు మెట్రోరైలు పొడిగింపు చేస్తారని తెలిపారు. రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్, తెల్లరేషన్ కార్డు దారులకు సన్నబియ్యం, జీవిత బీమా, ఆరోగ్యశ్రీ పెంపు, ఆసరా పింఛన్లు పెంపు వంటి అనేక సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అమలు చేస్తుందని వివరించారు. నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరిగేందుకు మరోసారి కారు గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరిరెడ్డి, భాస్కర్ గుప్తా, బల్‌రాం కురుమ, పాండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### సుధీర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

వనస్థలిపురం, నవంబర్ 25: ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న కోరారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డితో కలిసి సాగర్ కాంప్లెక్స్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గం సంపూర్ణ అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




చైతన్యపురి డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, రణధీర్‌రెడ్డి తదితరులు



కుమ్మరి బస్తీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఏర్పుల దేవ ప్రసన్నకుమార్



నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత, తదితరులు



మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి



సాగర్ కాంప్లెక్స్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న, డివిజన్ అధ్యక్షుడు అరవింద్‌రెడ్డి